# "భద్రం కొడుకో"

చల్లా శ్రీనివాస్

"భద్రిగాణ్ణి అన్నలు నంపేసిండ్లట!

అందరూ వింతగా సెప్పుకోవట్టింద్రు. మంగళోల్ల రాజేశం దగ్గరికిబోయిన గిదే ముచ్చట. కిరాణదుకాణం సాయిలు దగ్గరికి బోయినా గిదే ముచ్చట. బాయి (గని) కాడికిబోయినా గిదే ముచ్చట. ఊరు ఊరంతా గుప్పుమంది గీవార్త. అవు మరి. భద్రిగాడంటే తెల్వందెవరికి. సినిమాలో సిరంజీవి అందరికి తెలిసినట్లే గివీడు మా ఊళ్ళో అందరికి ఎరుకే. కాపోతే సిరంజివి ఈరో (హీరో) ఏశాలేత్తాడు. గివీడు ఇలనేశాలేత్తాడు. గంతే తేడా. భద్రిగాడు తెల్వని పోరగాడు గానీ, అంతెందుకు ఆరో తరగతి నదివే నా బిడ్డ వసంతకు కూడా వాడెరుకే. వాడి గురించి అందరూ కతకతలుగా సెప్పుకుంటరు. ఒకసారి మా వక్కింట్లోని ఏరుకట్ల నదానందమింట్ల దొంగతనం సేసిండని.

ఇంకోసారి బజార్లో ఎవలో ఆడామెను ఏదో అన్నాడని, అందరు సెప్పుకుంటాంద్ర.

నూత్తే నక్కగుంటడు గానీ బుద్ధులే రావణాసురిడిది. రావణానూరుడే పో. గానితో అన్నలకేం వని. గాణ్ణెందుకు నంపింద్రో నాకు ఎంత ఆలోసించినా తెల్వలేదు.

గిటోంటి విషయాలు మా నారాయణ మావ నక్కగా వూన గుచ్చినట్లు సెప్పుతడని మా మావింటికి బయలుదేరిన. దారిలోనే నరోజని కనిపించింది. అది నాకు భిడ్డ వరునవుద్ది నంకన పోరగాణ్ణేనుకొని ఒన్తుంది. నన్ను నూడగానే అది...

"అవునే సిన్నాయినా. గాభద్రిగాణ్ణి నంపేసిండ్లట గదా! అంది గునగునగా.

"వార్నీ నీక్కూడా తెలిసిందా....!"

"అందరూ సెప్పుకుంటుంటే యిన్న. ఎందుకు నంపిండ్లే"

"ఏమో గది తెలియకనే మా నారాయణ మావ దగ్గరికెళ్తున్నా"

"పోతే పోయిండు దొంగనచ్చినోడు" అంటూ తుపుక్కున ఊంచుకుంటూ (ఉమ్మేన్తూ) పోయింది.

నేను నారాయణ మావింటికి బయలుదేరిన. నేను పోయేనరికి మావ మంచంలో కూచొని బీడి ముట్టిత్తాండు. వక్కనే పేవర్లున్నై. నన్ను నూడగానే మావ సిన్నగా నవ్వుతూ....



"రా! అల్లుడు రా! ఏ బజిలీ (డ్యూటీ)" అన్నాడు.

"పొద్దటి బజిలి! నీయవ్వ బాయి వని పొడుగాను. ఒళ్ళంతా నెప్పులు. పొద్దున్నే బొగ్గుపెళ్ళ కాలికి తాకింది. పాణమెళ్ళి పొయిందనుకో."

"బాయి వనంటేనే గంత. ఊళ్ళో ఏ వ్యవసాయమో చేయక ఉన్నదంతా అమ్మిగీ కాలేరు (వట్నం) కొత్తే, మన బతుకులకు నుఖం లేకుండా పోయింది. నరేగాని శంకరిగాడేం జేత్తాండు."

"వాడిమీద దుబ్బవొయ్య. వాడికి వాడి తిరుగుడే నరిపోవట్టె వద్దురా వారీ అంటే ఇనడాయే. వదో తరగతి పేలయ్యిండు. ఇగ వాణ్ణి వీణ్ణి వట్టుకొని ఒకటే తిరుగుడు. సినిమాలు... సోకులు.... వదో తరగతి మళ్ళ గట్టరా అంటే ఇనుడెక్కడిది. మెడలదాక జుట్టు పెంచుకొని, లూజుపాయింట్లేనుకొని, తిరుగుడే, తిరుగుడు. నాకెప్పుడో

తిక్కదికగాలే ఆడి సంగతి తెలుత్తది.

"మన ఊరు మరీ సెడిపోయిందల్లుడూ! నిన్న మొన్న గోచీ పెట్టుకొని తిరిగిన పోరగాళ్ళు ఇప్పుడు మనల్నే చూసీ చూడనట్లు పోబట్టిరి. థూ! నీయవ్వ ఏం లోకం ఏందో! మరీ అన్యాయమైపోయింది" అంటూ తుపుక్కున ఊంచిండు.

"పోనీగా మామా! గా భద్రగాణ్ణి అన్నలు సంపింద్రటు గదా! ఎందుకే!?"

"గాని సంగతేం చెప్పమంటవల్లుడూ. గాడి సంగతి నీకు తెల్వదా ఏంది"

"రాత్రి పగలూ బజిలి సెయ్యడంతోనే సరిపోవట్టె. నరకంలాంటి బొగ్గుబాయిల, భగభగా మండిపోతుంటే పనిచేసి, పాతాళం నుండి ఎక్కొచ్చేసరికే కొంకులెక్కవట్టె. మంటర మంటర రాంగనే గింతంత తిని పడుకోంగానే తెల్లారవట్టె. మళ్ళీ గదే ఏనాయే. ఇంక ఊరు ఇషయంలేం తెలుత్తాయి. నీవంటే రిటేరయితివి. సదువుకున్నవ్ గాబట్టి గావార్త, గీవార్త సదివి తెలుసుకుంటవాయే"

సరే చెప్తా విను. భద్రిగాడు పదో తరగతి వరకు అంగడి బళ్ళో సదివిండు. ఆ తర్వాత అది కాస్త ఫేలై దుబారాగా తిరగడం మొదలెట్టిండు. వాడి లెక్కనే ఉండే కొందరు పోరగాళ్ళు వీడి సాయిత (స్నేహం) పట్టిండ్లు. ఇంకేంది. మనోడు వాళ్ళకు లీడరాయె. లీడరు కాగానే సోకులు పెరిగే. సోకుల కోసం పని పాటలేని గీ పోరగాళ్ళు దొంగతనాలు చేయడం మొదలెట్టింద్రు."

"మరి వాడి అయ్యా అవ్వా ఏం అనలేదా"

"ఏమంటారు. నీ లెక్కనే వాడి తండ్రి కూడా డ్యూటికి పోయి రాంగానే గింతంత తాగి బోర్లుడేనాయే. ఇక వీడికి పద్దెక్కడిది. తల్లి ఏమన్నా అంటే ఎదురుతిరుగుడేనాయే. గట్ల కొన్ని రోజుల తర్వాత భద్రిగాడు రంగురంగుల అంగీలేసుకొని (చొక్కాలు) ఒక బండి (మోటారు సైకిల్) మీద రయ్యిన అటూ ఇటూ తిరుగుతూ ఊరంతా గాలి తిరిగినట్టు తిరుగిండు. సాయితగాళ్ళ (స్నేహితుల) సూసుకొని అందరిమీదికి ఎగిరెగిరి పడిండు. బళ్ళకెళ్ళే అమ్మాయల్ని ఏడిపించడం సేసిండు. ఈ వార్త గానోట, గీనోట పోలీసోళ్ళకు తెలిసే. ఒకరోజు భద్రిగాణ్ణి పట్టుకుపోయి ఇయ్యరమయ్యర తన్నిండ్లు. రోకలు బండలు కూడా ఎక్కించిండ్లు.

"ఖర్మ పొడుగాను. అయినా గాడిదికొడుక్కి బుద్ధి రాలేదా!"

"కుక్కతోక వంకరన్నట్లే ఉండేది వాడి పోకడ. ఊళ్ళో ఏ దొంగతనాలయినా వాడిని తీసికెళ్ళి తన్నెటోళ్ళు, ఇట్లా ఓ ఏడాది గడిచింది. సరిగ్గా గీ సమయంలోనే అన్నలు మన ఊళ్ళో ఎక్కువయ్యిరి. సారా దుకాణాలు బంద్‌జేసిరి. జులాయి గాళ్ళందరికీ వార్నింగులిచ్చిరి. భద్రిగాణ్ణి కొట్టి అలసిపోయిన పోలీసోళ్ళు. ఇహ లాభం లేదని భద్రిగాణ్ణి ఇన్‌ఫార్మర్‌ను చేసిరి."

"ఇన్‌పార్మరంటే గా మధ్య అన్నలజాడ తెలిపిండ్లని ఇద్దర్నీ సంపెసిండ్లని సెప్పినవ్. గవాళ్ళేనా"

"అదే. భద్రిగాడు ఇగ రెచ్చిపోయి ఊరంతా నేనే అన్నట్లు తిరిగిండు. బళ్ళో సదువుకొనే అమ్మాయిలు బడికి పోవాలంటేనే భయపడింద్రు"

> **అప్పు**
>
> టీచర్ : "ఏరా రామూ! ప్రపంచ పటంలో మనదేశం ఎక్కడా కనిపించటం లేదారా?"
>
> రామూ : ఎలా కనిపిస్తుంది! ఈ మధ్య దాని మీద అప్పు తెచ్చాం కదండీ!"
>
> — డా.ఆర్. విజయకుమార్

"అంతే గదా! దీనితో అన్నలకీ విషయం తెలిసి ఆడిపై పోస్టర్లేసింద్రు, జాగ్రత్త అని. అయినా ఇన్లేడు. దానితో అన్నలు భద్రిగాణ్ణి సంపేసిండ్లు. అసలు తప్పంతా గీ పోరగాళ్ళదేనే? బుద్ధిగా సదువుకోండ్రా అంటే వినరాయే. తల్లి దండ్రులను పరెషాన్ చేత్తరు. మరీ మనూరు అడవైపోయిందల్లుడూ. ఫేలయినోళ్ళంతా హజార్ల గుంపులు గుంపులుగా నిలబడి బాతఖానీలు కొట్టుడాయే. గింతంత లేరుకాని గ్రూపులాయే. మన ఊళ్ళో గీళ్ళంతా ఎప్పుడు మారుతారో ఏందో. పన్లేని పోరగాళ్ళకే రకరకాల ఆలోచనొత్తాయి. మళ్ళీ గీ పోరగాళ్ళనుండే ఇంకో భద్రిగాడొత్తడు గూడ" అన్నాడాయన.

అవ్వతోడు మావగామాటనగానే నాకు నా కొడుకే గుర్తుచ్చిండు. నా గుండే ఎందుకో కలుక్కుమన్నది. ఎర్రగా కాలుతున్న బొగ్గు పెళ్ళ కసుక్కున నా గుండెలో దించినట్లయ్యింది. ●

## వెంట్రుకలు ఎందుకు?

మనిషి మేమల్. మేమల్స్ కొంత వెంట్రుకలు కలిగి వుంటాయి. ఇతర జంతువులలో జుట్టు ఎలా వాటికి ఉపకరిస్తుందో మనం చూస్తూనే వుంటాం. జుట్టు జంతువులో శరీర వేడిని సంపాదిస్తుంది.

ఉష్ణదేశోత్పన్నమైన ప్రదేశాలలో వుంటే జంతువులకు జుట్టు సూర్యకిరణాల వేడి నుండి కాపాడుతుంది. జంతువు మెడభాగంలోని జూలు వెంట్రుకలు మెడని కాపాడుతాయి. ముళ్ళపందికి ముళ్ళలాంటి వెంట్రుకలు శత్రువుల నుండి రక్షణ కల్గిస్తాయి, కాని మనిషికి ఎందుకు వెంట్రుకలు అంటే? మనిషి పుట్టుక నుండి నూగులాంటి వెంట్రుకలు కలిగి వుంటాడు. మనిషి పెరిగి పెద్ద అవడం.కొద్ది నూగు నుండి వెంట్రుకలుగా మార్పుచెందుతాయి. ఈ మార్పు స్పెషల్ హార్మోన్స్ వున్న కొన్ని గ్లాంట్స్ వల్ల జరుగుతుంది. మగవాళ్ళలో ఈ హార్మోన్స్ వల్ల మొహం మీద శరీరం మీద తలమీద జుట్టు మొలుస్తుంది. అదే ఆడవారిలో అయితే ఈ హార్మోన్స్ పాజిటివ్‌గా పనిచేసి, మొహం మీద శరీరం మీద చాలా తక్కువ జుట్టును తలమీద ఎక్కువ [illegible] సు పెంపొదిస్తుంది. మగవాళ్ళలో ఆడవాళ్ళలో ఈ పెరుగుదల మార్పును "సెంకటరీ సెక్స్ కేరెక్టర్స్" అంటారు మరొక విధంగా ఈ మార్పు రెండు సెక్స్‌లో గమనిస్తే మగవాళ్ళలో పెరిగిన గెడ్డం అతను మగవాడుగానే గుర్తించే ఓ సిమ్‌బల్‌గానే కాక అది మగవాడిలో పవర్‌ని డిగ్నిటీని ప్రతిఫలిస్తుంది.

ఛార్లెస్ డార్విన్ 19వ శతాబ్దపు ప్రముఖ నాచ్యురలిస్ట్ ఏమని విశ్వసించేవారంటే మగవాడిలో అంత జుట్టుకు కారణం చెమట స్వేద నుండి వర్షం నుండి శరీరాని కాపాడటానికి అని అలానే కనుబొమ్మలు, ఐలేషన్, చెవులో, ముక్కులో మొలిచే జుట్టు దుమ్ము, క్రిముల నుండి కాపాడటానికి అని చెబుతారాయన.

— కాజ హనిత.

> **ప్రేమ**
>
> "మన ప్రేమకి కులం, మతం... ఇవేమీ అడ్డు కాదు పద్మా!"
>
> "కాని నా పెళ్ళే అడ్డు అనుకుంటా గాంధీ!"
>
> "..........!?"
>
> — సాయిగంగాధర్ చామర్తి.